Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# అనుశాసనికపర్వములో శివుడు పార్వతికి చెప్పిన ధర్మ,న్యాయ సూత్రాలు

**డా.డి.యువశ్రీ, డా.జి.ఇందిరా ప్రియదర్శిని, డా.పి.డి.సెల్వి**
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము,
తిరుపతి, చరవాణి: 9885940011

## పరిచయం

మహాభారతము ఒక విజ్ఞాన సర్వస్వం. ధర్మశాస్త్రం. నీతి నియమ విరాజితం. భారతములో అనేకచోట్ల అనేక కథల ద్వారా ధర్మాలు ఆవిష్కరింపబడ్డాయి. కొన్నిచోట్ల సంభాషణల ద్వారా కూడా ధర్మాలు ప్రతిపాదింపబడ్డాయి. ఇటువంటి స్థితి భారతమంతా పరివ్యాప్తమై ఉన్నప్పటికీ అరణ్యపర్వములోనూ, శాంతిపర్వములోనూ, అనుశాసనికపర్వములోనూ అత్యధికంగా గోచరిస్తున్నాయి.

మహాభారతములోని అనుశాసనికపర్వములో శివపార్వతుల సంవాదం ఒక అద్భుతఘట్టం. లోక కల్యాణం కోసం పార్వతీదేవి అడిగిన ప్రశ్నలకు పరమశివుడు అత్యంత నిగూఢమైన ధర్మసూత్రాలను వివరించాడు. ఈ సంభాషణనే 'మాహేశ్వర ధర్మాలు' అని కూడా పిలుస్తారు.

కురుక్షేత్ర యుద్ధం ముగిసిన తర్వాత భీష్మ పితామహుడు అంపశయ్యపై ఉండి ధర్మరాజుకు అనేక ధర్మాలను బోధిస్తాడు. అందులో భాగంగా పూర్వం శివుడు పార్వతికి ఉపదేశించిన న్యాయ సూత్రాలను వివరిస్తాడు. ఈ సంభాషణ కేవలం ఆధ్యాత్మికమే కాకుండా, ఒక వ్యక్తి సమాజంలో ఎలా జీవించాలో తెలిపే నైతిక నియమావళిగా కూడా పరిగణింపబడుతుంది.

## శివుడు పార్వతికి చెప్పిన ధర్మ,న్యాయ సూత్రాలు

అనుశాసనికపర్వము పంచమాశ్వాసములో శివుడు పార్వతికి చెప్పిన రాజ ధర్మాలు, ఈ రాజ ధర్మాల్లో రాజు పాటించాల్సిన న్యాయ సూత్రాలు అంతర్లీనంగా చోటుచేసుకొన్నాయి.

రాజు తన రాజ్యాన్ని సక్రమంగా పాలించేందుకు నీతిశాస్త్రం, ధనుర్వేదం మొదలైన విద్యలు అభ్యసించాలి. యజ్ఞయాగాది కర్మలు చేయించాలి. యోగ్యులైన వారికి దానాలివ్వాలి. సాధువులను, పండితులను రక్షించాలి. దుష్టులను శిక్షించాలి. ఈ సూత్రాలను పాటిస్తూ పాలనా వ్యవస్థను కొనసాగించాలి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**॥కం॥ "రమణీ! యధ్యయనము యజ**
**నము దానము సాధుపోషణము దుర్జనులన్**
**దమియించుటయు సముత్సా**
**హము కల్మియు ధృతియు నృపులకగు ధర్మంబుల్"**

**(అనుశాసనికపర్వము, పంచమాశ్వాసము, పద్యం:10, పుట:646)**

రాజు విశేష ఆయుధ సంపదను కలిగి ఉండాలి. శత్రురాజులను ఓడించి వారి సంపదలో 1/6 వ భాగం కప్పంగా తీసుకోవాలి. తమ రాజ్యంలోని ప్రజల ఆదాయంలో నుండి ఆరవపాలు పన్నుగా తీసుకోవాలి. తమను నమ్మియున్న సేవకులను పోషించాలి. ప్రజల మధ్య ఏర్పడ్డ సమస్యలకు సరైన తీర్పు చెప్పేటప్పుడు నిష్పక్షపాత బుద్ధితో వ్యవహరించాలి. ప్రజలను ధర్మంగా, న్యాయంగా పాలించడం రాజు కర్తవ్యం.

**॥తేట॥ "శస్త్ర జీవికయును నరిషష్ఠ భాగ**
**మా హరించుటయును భృత్య నరయుటయును**
**బ్రజ వివాదంబు వినుచోటఁ బక్షపాతి**
**గామియును రాజులకుఁగృత్య కర్మకోటి"**

**(అనుశాసనిక పర్వము, పంచమాశ్వాసము, పద్యం:11, పుట:647)**

రాజు అందరిలాగే శరీరం కలిగి, భోజనాదులు చేస్తూ ఉండి కూడా అందరిచేత నమస్కరించబడతాడు. నిగ్రహానిగ్రహ సమర్థుడుగా సంచరిస్తాడు. సర్వాధిపత్యంతో శోభిల్లుతాడు. దీనికి కారణం ఏమిటి? అని పార్వతి శివుడిని ప్రశ్నించింది.

ఈ ప్రశ్నకు సమాధానంగా శివుడు ఈవిధంగా చెప్పాడు. రాజార్హత తపస్సు వల్ల లభిస్తుంది. అందువల్లనే ఇతరులకు నమస్కార యోగ్యుడౌతాడు. నిగ్రహానుగ్రహ సమర్థుడౌతాడు. తాను నీతిపరుడై ఇతరులను నీతిపరులుగా చేస్తాడు. న్యాయవిచారణ చేసి శిక్ష విధించేటప్పుడు తనవాడు, పరుడు అనే భేదం పాటించడు. శత్రురాజుల కార్యకలాపాలను, తన రాజ్యంలోని ప్రజల కార్యకలాపాలను చారుచక్షుడై గ్రహిస్తాడు. సత్యవాక్పరిపాలకుడై విఖ్యాతి పొందుతాడు.

రాజు యత్నపరుడు కావాలి. ప్రియంగా సంభాషించాలి. విద్యలయందు శ్రద్ధాసక్తులు కలిగి ఉండాలి. సంధి, విగ్రహం మొదలైన షట్తంత్ర ప్రయోగ నైపుణి వల్ల ఏర్పడ్డ చిక్కులు తొలగించుకోవాలి. దీనుల ఆపదలు తొలగించాలి. ఆజ్ఞానుసారం పనులు చేయించటంలో చాతుర్యం ప్రదర్శించాలి. ఇవి రాజులు అనుసరించవలసిన ధర్మాలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

॥కం॥ "ఉద్యోగము ప్రియవాదిత
విద్యాపరినిష్ఠ సంధి విగ్రహ విహితా
వద్యత దీనానాథ వి
పద్యాపన మాజ్ఞవెరవు పాటించుఁదగన్"

(అనుశాసనికపర్వము, పంచమాశ్వాసము, పద్యం:49, పుట: 664)

అదే విధంగా రాజు ధర్మాన్ని రక్షిస్తాడు. అధర్మాన్ని శిక్షిస్తాడు. అకారణంగా యుద్ధం చేయడు. న్యాయబద్ధంగా యుద్ధానికి సిద్ధమౌతాడు. యజ్ఞాలు, దానాలు చేస్తాడు. ఈ నీతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే రాజుకు పాపం కలుగుతుంది. ప్రజలను కన్నబిడ్డల్లాగా కాపాడి సంపదను, పేరు ప్రఖ్యాతులను గడిస్తాడు. చివరకు స్వర్గసుఖాలను పొందుతాడు.

రాజు పూర్వోక్త న్యాయ విరుద్ధ కార్యాలు చేస్తే నరకాల పాలవుతాడు. పాపం వల్ల కలిగే దుఃఖాలు ఒకప్పుడు ఇతరులను వదలవచ్చునుగానీ రాజును మాత్రం ఎన్నటికీ వదలవు.

॥కం॥ "ఈ నీతులకు విరుద్ధము
లైన పనుల నరకములకు నరుగు నృపతి పా
పానీత దుఃఖ మొకతఱి
మాను నొరుల కతని కెపుడు మానక యుండున్."

(అనుశాసనికపర్వము, పంచమాశ్వాసము, పద్యం:51, పుట:665)

ఏరాజు అయితే పైన వివరించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని న్యాయాన్ని అనుసరించి ప్రజలను రక్షిస్తాడో ఆరాజు కీర్తిని పొందుతాడు. మరణించిన తర్వాత పుణ్యలోకాలకు వెళ్తాడు.

శిక్ష విధించేటప్పుడు రాజు లేదా న్యాయాధికారి తన స్వంత బంధువులను కూడా విడిచి పెట్టకూడదు. అంటే నిష్పక్షపాత న్యాయాన్ని పాటించాలి అని శివుడు పార్వతికి చెప్పిన అంశాలు నేటి ఆధునిక సివిల్, క్రిమినల్ చట్టాలకు ప్రాథమిక సూత్రాలుగా ఉన్నాయి. ముఖ్యంగా ధర్మం, సత్యం, అహింస, సమానత్వం అనే నాలుగు స్తంభాలపై ఈ న్యాయసూత్రాలు ఆధారపడి ఉన్నాయి.



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ముగింపు**

శివుడు పార్వతికి చెప్పిన ఈ ధర్మ,న్యాయ సూత్రాల సారం ఒక్కటే;

**॥శ్లో॥ "శ్లోకార్ధేన ప్రవక్షామి**
**యదుక్తం గ్రంథ కోటిభిః।**
**పరోపకారః పుణ్యాయ**
**పాపాయ పరపీడనమ్॥"** అంటే ఇతరులకు మేలు చేయడం పుణ్యం. కీడు చేయడం పాపం. ఆనుశాసనికపర్వములోని ఈ సూత్రాలు కేవలం ఒక మతానికి సంబంధించినవి కావు. ఇవి మానవాళికంతటికీ వర్తించే సార్వజనీన ధర్మాలు. వీటిని పాటించిన వాడు ఇహలోకంలో కీర్తిని, పరలోకంలో మోక్షాన్ని పొందుతాడు.

**ఆధార గ్రంథం:**


- కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము, ఆనుశాసనికపర్వము,తితిదే, తిరుపతి.